
సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కేక్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


మిరుదొడ్డి: అక్బర్‌పేట-భూంపల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


దుబ్బాక దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, ప్రజాప్రతినిధులు


మద్దూరులో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంతోశ్‌కుమార్, నాయకులు


ధూళిమిట్టలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ చేస్తున్న మండల అధ్యక్షుడు యాదగిరి


మిరుదొడ్డిలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కొండపాక : దుద్దెడ శంభు ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు


నంగునూరు : గట్లమల్యాలలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


గజ్వేల్ : కేసరి హనుమాన్ ఆలయం వద్ద కేక్ కట్ చేస్తున్న యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి


సిద్దిపేట వేంకటేశ్వరాలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# జనహృదయ నేతకు జేజేలు

**ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు**

తెలంగాణ రాష్ట్ర ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. జై కేసీఆర్.. జైజై తెలంగాణ, కేసీఆర్ జిందాబాద్ అంటూ చేసిన నినాదాలు మిన్నంటాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మసీదు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామాల్లో పలుచోట్ల మొక్కలు నాటారు. ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ, వివిధ గ్రామాల్లో ప్రజలకు అన్నదానం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు అభివృద్ధిలో మన రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దేనని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలను అమలు చేశారని చెప్పారు. రాజకీయ లకతీతంగా సంక్షేమ పథకాలు అందించి ప్రజల మనస్సు గెలుచుకున్న ప్రజా నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. – సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, ఫిబ్రవరి 17


తొగుట : రాంపూర్ ఆలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు


మర్కూక్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


రాయపోల్ పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ములుగులో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జహంగీర్


దుబ్బాకలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్, తదితరులు


బెజ్జంకిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


అక్కన్నపేటలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



హుస్నాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, నాయకులు


వర్గల్ : గిర్మాపూర్‌లో కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


చేర్యాల దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నారాయణరావుపేట ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకులు


గజ్వేల్‌లో మొక్క నాటుతున్న ఎంపీపీ

## డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

చేర్యాల, ఫిబ్రవరి 17: మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో రూ.5 లక్షలతో నిర్మించే సీసీ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణీశ్రీధర్‌రెడ్డి వార్డు కౌన్సిలర్ చెవిటి లింగంతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్నివార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, నాయకులు భాస్కర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిరంజీవులు, మేనేజర్ ప్రభాకర్, వార్డు అధికారి శ్రీనివాస్, నాయకులు కాటం శ్రీనివాస్, పోతుగంటి కరుణాకర్, నవీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

తొగుట, ఫిబ్రవరి 17: మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి అన్నారు. మండలంలోని వెంకట్‌రావుపేటకు చెందిన ఎర్రోళ్ల మైసయ్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రాంరెడ్డి శనివారం మైసయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పులిగారి శివయ్య, నాయకులు స్వామిగౌడ్, పరశురాములు, చంద్రం, లక్ష్మణ్, నరేశ్, స్వామి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ముఠా అరెస్ట్

చేర్యాల, ఫిబ్రవరి 17: మండలంలోని ముస్త్యాల గ్రామ వైకుంఠధామం సమీపంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను చేర్యాల సీఐ ఎల్.శ్రీను, మద్దూరు ఎస్సై యూనూస్ అహ్మద్‌ఖాన్ పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి చేర్యాల సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ గంజాయి విక్రయ ముఠా సభ్యుల వివరాలు వెల్లడించారు. చేర్యాల పట్టణానికి చెందిన నాగిని రాజు, అంజనాపురం రాకేశ్, ముస్త్యాలకు చెందిన సల్లారి సిద్ధిరాములు ముస్త్యాల గ్రామ వైకుంఠధామం దగ్గర గంజాయి విక్రయించేందుకు వేచి ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి వెళ్లి ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 74 గ్రాముల గంజాయితోపాటు బంగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో ఏఎస్సై నవీన్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

గజ్వేల్, ఫిబ్రవరి 17 : రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం గజ్వేల్ పట్టణంలోని తూప్రాన్ మార్గంలో పట్టుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పుట్టగుడెం గ్రామానికి చెందిన బున్యం రాజారాం, వడ్డీల జగదీశ్ బొలెరో వాహనంలో తరలిస్తున్న 40 క్వింటాళ్ల బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు రైస్‌మిల్లుల్లో అమ్మడానికి తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.






సిద్దిపేటలో కేసీఆర్ బర్త్‌డే కేక్ కట్ చేస్తున్న వంశీధర్‌రావు, తదితరులు

## కేవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసీఆర్ బర్త్‌డే

సిద్దిపేట, ఫిబ్రవరి 17: బీఆర్ఎస్ నాయకుడు, కేవీఆర్ ఫౌండేషన్ అధినేత కల్వకుంట్ల వంశీధర్‌రావు ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సిద్దిపేటలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 102 మంది రక్తదానం చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో అంబేద్కర్ సంఘానికి 50 కుర్చీలు అందజేశారు. చింతమడక విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పుస్తకాలు పంపిణీ చేశారు. తోర్నాలలో కేసీఆర్ క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయంలో బర్త్‌డే కేక్ కట్ చేశారు.

## కాంగ్రెస్ నాయకుల్లారా.. ఖబడ్దార్

చిన్నకోడూరు, ఫిబ్రవరి 17: కాంగ్రెస్ నాయకుల్లారా ఖబడ్దార్.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం చిన్నకోడూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం దాదాపు 14 ఏండ్లు కొట్లాడి, 7సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకుడు హరీశ్‌రావుపై కాంగ్రెస్ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊరుకునేదిలేదన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావుపై మరోసారి విమర్శలు చేస్తే గుణపాఠం చెబుతామన్నారు. డీసీసీబీ డైరెక్టర్ రామచంద్రం, గంగపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉమేష్‌చంద్ర, నాయకులు పాల్గొన్నారు.


## ప్రతాప్‌రెడ్డికి ఆహ్వానం

గజ్వేల్, ఫిబ్రవరి 17: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి మున్సిపల్ పరిధిలోని సంగుపల్లికి చెందిన కుర్మ సంఘం సభ్యులు కలిశారు. చండీశ్వర కామరాతి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ ప్రతాప్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేశారు. కౌన్సిలర్ రజిత, నాయకులు స్వామిచారి, భీరయ్య, యాదగిరి, చంద్రం, నర్సింహులు, యాదగిరి, లక్ష్మణ్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక హస్తకళలు

- జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 17 : భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు చేనేత హస్తకళలు ప్రతీకలు అని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజారాధాకృష్ణశర్మ అన్నారు. శనివారం పట్టణంలోని శివమ్స్ గార్డెన్‌లో కళాభారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా మేళాను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ చేనేత కళాకారుల నైపుణ్యం అద్భుతమన్నారు. చేనేత కార్మికులు హస్తకళల రూపాలను కొత్తగా ఆవిష్కరిస్తూ మనదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటుతున్నారని అన్నారు. అంతకుముందు మేళాలోని చేనేత వస్త్రాలు, కళాఖండాలను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో చేనేత హస్తకళ నిర్వాహకులు సత్యనారాయణ, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న సీఐ, ఇరిగేషన్ అధికారులు

## సాగునీటి కోసం రైతుల ధర్నా

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 17: మల్లన్నసాగర్ నుంచి సాగునీటిని విడుదల చేయాలని మాచాపూర్, వెంకటాపూర్, సీతారాంపల్లి, ముస్తాబాద్ మండలంలోని మొర్రాపూర్ రైతులు చింతమడక వెళ్లే రోడ్డుపై బైఠాయించి శనివారం ధర్నా నిర్వహించారు. భూమి కోల్పోయిన కొందరికి పరిహారం తక్కువగా వచ్చిందని మాచాపూర్ కెనాల్ పనులను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఆయా గ్రామాల రైతులు అక్కడికి చేరుకొని సాగునీటిని విడుదల చేయాలని ధర్నా చేపట్టారు. ఇరిగేషన్ డీఈ, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను ఘటనాస్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి సర్దిచెప్పడంతో ధర్నా విరమించారు.

**PUBLIC NOTICE**

UNDER INSTRUCTIONS of Our Client Sri Nakka Pentaiah Goud, S/o Sri Nakka Narayana Goud, we hereby caution to the General Public that, the agriculture land in Sy.No.768/AA1, 768/AA2, 768/AA3, 768 EE/2/1, 768 EE/2/2, 768 UU, 768 E, 768 EE/1, 768/U, admeasuring to an extent of Ac:8.20 Gts, situated at: Jagadevapur Village & Mandal, Siddipet District, Jagadevapur Grampanchayath, belongs to Sri Pokala Narsimhulu, S/o Sri Narsaiah, Sri Pokala Swamy, S/o. Sri Pokala Naraiah, Sri Pokala Kanakayya, S/o Sri Narsaiah, Smt. Pokala Lalitha, W/o Sri Balayya, Sri Pokala Anil Kumar, S/o Sri Balayya, Sri. Pokala Narayana, S/o Sri Malayya, Sri Pokala Satayya, S/o.Sri Narsaiah, Sri Pokala Mallesh, S/o.Narsaiah, Sri Pokala Anjaiah, S/o.Narsaiah. The above said persons have entered into agreement for the sale with our client Sri. Nakkala Pentaiah Goud, for sale of the above mentioned agriculture land, Vide Agreement of Sale Dt.11-09-2023 for valuable Sale Consideration and substantial part sale consideration to the said vendors. In these circumstances, it has necessary to make aware of the General Public in this regard about the said transaction of purchasing the said schedule property etc.

Thus, THE GENERAL PUBLIC, any Person, institutions, Firm Or Company, Banks having any right, title, interest, lien or claim in respect of the schedule property etc., or any part thereof and disputing rights, title or interest of said persons/Vendors over the same, are requested to notify their written objections to the undersigned along with documentary proof thereof within 7 (Seven) days of this publication, failing which it shall be deemed that no one has any right, title, claim, lien or interest in the said property and our client shall proceed ahead with transaction on the basis that the said property is unencumbered or undisputed etc. in whatsoever manner.

**SCHEDULE PROPERTY**

All that Agricultural land in Sy.No.768/AA1, 768/AA2, 768/AA3, 768 EE/2/1, 768 EE/2/2, 768 UU, 768 E, 768 EE/1, 768 U admeasuring to an extent of Ac:8.20 Gts, situated at: Jagadevapur Village & Mandal, Siddipet District, Jagadevapur Grampanchayath.

Sd/- **A.ALAVENDAR GOUD,** Advocate
**AVERLEX CHAMBERS,** Plot No 59, Syndicate Bank Colony West Marredpally, Secunderabad-500026. **Mob: 9848049216.**
**Email : office@averlex.in, www.averlex.in**